ఆగస్టు 9 న శ్రీ వైష్ణవ క్రికెట్ టోర్నమెంట్

సూర్యాపేట: ఆగస్టు 2(వాయిస్ టుడే న్యూస్) : జిల్లా కేంద్రం లోని జమ్మిగడ్డ సుమంగళి ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న గ్రౌండ్స్ లో ఆగస్టు 9వ తేదీ బుధవారం రోజున శ్రీ నల్లాన్ చక్రవర్తుల రామానుజాచార్యులు వెంకట రమణమ్మ స్మారకార్థం సూర్యాపేట జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటును నిర్వహిస్తున్నామని టోర్నమెంట్ నిర్వాహకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం రోజు విద్యుత్ శాఖ మంత్రివర్యులు శ్రీ గుంటకండ్ల జగదీష్ రెడ్డి ని కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు ఈ టోర్నమెంట్ లో గెలిచిన వారికి మంత్రి చేతుల మీదుగా ట్రోఫీ నగదు బహుమతి బహూకరించబడునని వారు తెలిపారు. సూర్యాపేట జిల్లాలో వివిధ గ్రామాలలో ఆలయాలలో పనిచేయుచున్న అర్చకులు శ్రీ వైష్ణవ కుటుంబాల యువకులు అందరూ ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. మ్యాచ్ జరిగిన రోజు సాయంత్రం మంత్రి సమక్షంలో ట్రోఫీ అందజేయబడుతుందని రన్నర్స్ ప్రైజ్ కూడా ఇస్తున్నామని మ్యాచులలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు కూడా ఇవ్వనున్నట్లు నిర్వాహకులు వేణుగోపాలచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మురళీధరాచార్యులు శ్రీనివాసాచార్యులు, సంకర్షణ ఆచార్యులు, శరత్ చంద్ర, హరి చరణ్ దరూరి రాఘవ, దరూరి శ్రీనాథ్, రామానుజ, సంతోష్, ఉపేంద్ర ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2 మూడు గంటల అదనపు ప్రసారాలు

- పాఠ్యాంశాల అదనపు ప్రసారాలు
- ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రతి రోజు ఐదు గంటలు
- పరీక్షలపై ప్రత్యేక అవగాహన ప్రసారాలు
- టి-సాట్ సీఈవో శైలేష్ రెడ్డి
- (టి.సాట్-సాఫ్ట్ నెట్)

గ్రూప్-2 పోటీ పరీక్షలకు ఆగస్టు మూడవ తేదీ గురువారం నుండి మరో మూడు గంటలు అదనంగా పాఠ్యాంశాలు ప్రసారం చేయనున్నట్లు టి-సాట్ సీఈవో రాంపురం శైలేష్ రెడ్డి బుధవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. గత నెల రోజులుగా ప్రతి రోజు రెండు గంటల ప్రసారాలు అందించిన టి-సాట్ నెట్వర్క్ ఛానళ్లు మూడవ తేదీ ఉదయం ఐదు గంటల నుండి 10 గంటల వరకు మరో మూడు గంటల అదనపు ప్రసారాలు కొనసాగించనున్నట్లు ప్రకటించారు. నిపుణ ఛానల్ లో సాయంత్రం ఐదు గంటల నుండి రాత్రి పది గంటల వరకు ఇంగ్లీష్, జాగ్రఫీ, తెలంగాణ ఉద్యమం, చరిత్ర, ఎకానమి సబ్జెక్టులపై ప్రసారాలుంటాయని, మరుసటి రోజు విద్య ఛానల్ లో తెల్లవారుజామున ఐదు గంటల నుండి 10 గంటల వరకు పున:ప్రసారాలుంటాయన్నారు. గ్రూప్-2 పరీక్ష ఆగస్టు 29,30 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు టీఎస్పీయస్సీ ప్రకటించడంతో అభ్యర్థులకు మరిన్ని పాఠ్యాంశాలు అందించాలన్న ఉద్దేశ్యంతోఈ నిర్ణయం తీసుకున్నట్లు శైలేష్ రెడ్డి స్పష్టం చేశారు.జూలై మొదటి వారం నుండి రెండు గంటలు ప్రసారాలు అందించిన టి-సాట్ నెట్వర్క్ ప్రస్తుతం అందించే మరో మూడు గంటలు అదనం కానున్నాయని, పరీక్షల సందర్భంగా సబ్జెక్ట్ లపైప్రత్యేక అవగాహన ప్రసార కార్యక్రమాలుంటాయని సీఈవో శైలేష్ రెడ్డి వివరించారు.

కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఒలంపిక్ అసోసియేషన్

(భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 02) : కలెక్టర్ గా నూతనంగా కలెక్టర్ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ప్రియాంక అలా ను బుధవారం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ బాధ్యులు మర్యాద పూర్వకం గా కలిశారు. ఈ సందర్భం గా తమ అసోషిషన్ ఆధ్వర్యం లో చేపడుతున్న కార్యక్రమాల గురించి కలెక్టర్ కి వివరించినట్లు ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కె. మహిధర్ తెలిపారు. అసోసియేషన్ జిల్లా కోశాధికారి రాసపెల్లి రాజేంద్రప్రసాద్, రుద్రంపూర్ సర్పంచ్ గుమ్మడి సాగర్, యోగ జిల్లా కార్యదర్శి గుమ్మాలాపురం సత్యనారాయణ, ఇండియన్ స్టైల్ రెజ్లింగ్ జిల్లా కార్యదర్శి బరిగెల భూపేష్, అథ్లెటిక్స్ జిల్లా కోచ్ పాము నాగేందర్ తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

వరద నష్టం అంచనా కు కేంద్ర బృందం రాక : కలెక్టర్

(భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 02): ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలు వల్ల జరిగిన నష్టం ను అంచనా వేసేందుకు కేంద్ర అధికారిక బృందం జిల్లాకు రానున్నట్లు కలెక్టర్ ప్రియాంక అలా తెలిపారు. ఈ విషయమై కలెక్టర్ బుధవారం ఐడిఓసి కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కేంద్ర కమిటి పర్యటనపై రెవిన్యూ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, వ్యవసాయ, ఉద్యాన,

ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కమిటి పర్యటన నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని చెప్పారు. మండలం, క్లస్టర్ వారిగా జరిగిన నష్టాలపై వ్యవసాయ, ఉద్యాన, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, విద్యుత్, మిషన్ బగీరథ తదితర అధికారులు సమగ్ర నివేదికలతో హాజరు కావాలని చెప్పారు. జరిగిన నష్టాలు గణన సందర్భంగా అధికారులు తప్పక ప్రభుత్వ మార్గ దర్శకాలు, నిబంధనలననుసరించి ఎలాంటి పక్షపాతాలకు తావులేకుండా నిష్పక్షపాతంగా పారదర్శకంగా ఎంతో పకడ్బందిగా నివేదికలు తయారు చేయాలని చెప్పారు. దెబ్బ తిన్న పంటలపై విస్తీర్ణం, సర్వే నంబర్ వారిగా సమగ్రమైన నివేదికలు తయారు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.

సమావేశంలో ఐటిడిఏ పిఓ ప్రతీకై జైన్, అదనపు కలెక్టర్ రాంబాబు, డిఆర్డిఓ మధుసూదన్ జు, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వరరెడ్డి, డిపిఓ రమాకాంత్, పశుసంవర్ధక శాఖ డిడి పురందర్, వ్యయసాయ శాఖ అధికారి అభిమన్యుడు, ఉద్యాన అధికారి మరియన్న, ఆర్ అండ్ బి భీమ్లా, పిఆర్ ఈఈ మంగ్యా, గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ తానాజి, మిషన్ బగీరథ ఈ ఈ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలు నిర్మించుకునే విధంగా ప్రోత్సహించండి

డిఆర్డిఓ విజయలక్ష్మి

నిర్మల్ జిల్లా.ముధోల్ నియోజక వర్గం.ఆగస్ట్.2 (వాయిస్ టుడే): గ్రామాల్లో ప్రజలు ఇంకుడు గుంతలు నిర్మించుకునే విధంగా ప్రోత్సహించాలని నిర్మల్ జిల్లా డిఆర్డిఓ విజయలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం ముధోల్ మండలంలోని తరోడా గ్రామంలో సెగ్రిగేషన్ షెడ్డుతో పాటు ఇంకుడు గుంతలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంకుడు గుంతల ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఇంకుడు గుంతలు నిర్మించుకోవడంతో భూగర్భ జలాలు పెరుగుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్ బాబు, సర్పంచ్ శ్వేత రవికిరణ్ గౌడ్, ఏపీఓ శిరీష, ఈజీఎస్ టిఏ దాస్, తదితరులు, పాల్గొన్నారు.

ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభం

కొడిమ్యాల (ఆగస్టు 02/23) వాయిస్ టుడే: కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం తెలుగు సబ్జెక్టు ఎఫ్ఎల్ఎన్(ఫౌండేషనల్ లిట్రసి అండ్ న్యూమరసి)పైన ఉపాధ్యాయులకు తొలిమెట్టు కార్యక్రమం ఉద్దేశాలు,లక్ష్యాలు పాఠ్య పుస్తకాలు,వర్క్ సీటు సంబంధించిన పుస్తకాలు లెసన్ ప్లాన్లకు సంబంధించిన విషయాల పైన బుధవారం నుండి ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం తెలుగు,ఇంగ్లీషు మ్యాస్ సంబంధించిన సబ్జెక్టుల పైన శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది.ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల ఎంపీపీ మేనేని స్వర్ణలత పాల్గొన్నారు. కార్యక్రమం ఉద్దేశాలు లక్ష్యాలు గురించి ప్రభుత్వ పాఠశాల పట్ల ప్రభుత్వం చేస్తున్నటువంటి మన ఊరు మనబడి కార్యక్రమం అభివృద్ధి గురించి తెలపడం జరిగింది.నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రావు,నాంపల్లి మల్లేశం,హరిత తర్వాత శిక్షణ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ సెక్టోరియల్ ఆఫీసర్ సంతోష్ కుమార్ సందర్శించి ఎఫ్ఎల్ఎన్ యొక్క ఉద్దేశాలు లక్ష్యాలు వాటి వల్ల విద్యార్థుల్లో కనీస సామర్థ్యాల సాధనకు నూతనంగా సోపానాలు ఏ రకంగా ఉపయోగపడతాయో సవివరంగా వివరించడం జరిగింది. రిసోర్స్ పర్సన్లు హరికృష్ణ ప్రసాద్ సంతోష్ ఉపాధ్యాయులు ఆదిరెడ్డి, మల్లారెడ్డి,భూపతి రెడ్డి,పద్మావతి, రజిత,సిఆర్పి తులసి పీరియడ్ ప్లాన్ సంబంధించి సమాచారం వివరించడం జరిగింది.

రబింద్రాలో ఎఫ్ఎల్ఎన్ ట్రైనింగ్

నిర్మల్ జిల్లా.ఆగస్ట్.2(వాయిస్ టుడే): ముధోల్లోని రబింద్ర ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాలకు ఎఫ్ఎల్ఎన్ ట్రైనింగ్ను ప?నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ముధోల్ మండల ఎంఈవో మైసాజీ, కో-ఆర్డినేటర్ మమత హాజరయ్యారు. సుమార 40 మంది యస్జిటి ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ క్యారక్రమంలో భాష, గణితం ప్రాథమిక అంశాలను విద్యార్థులకు ఎలా అవగాహన కల్పించాలో మెళుకువలను నేర్పిస్తారు. ఈ సందర్భంగా రబింద్ర పాఠశాల ప్రిన్సిపల్ సాయినాథ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించడం మాకు చాలా గర్వకారణంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు, పాల్గొన్నారు.

ఉమ్మడి నల్గొండ జిల్లా బెస్ట్ క్లబ్ గా వాసవి క్లబ్

కోదాడ: ఆగస్టు2 (వాయిస్ టుడే ప్రతినిధి): వాసవి క్లబ్ కోదాడ వారి సేవలు గుర్తించి ఉమ్మడి నల్లగొండ జిల్లా బెస్ట్ క్లబ్ గా వాసవి క్లబ్ కోదాడ ని ఎంపిక చేసిన గవర్నర్ వంగవీటి వెంకట గురుమూర్తి సోమవారం అధ్యక్షులు ఇమ్మడి సతీష్ బాబు, కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్ లకు రీజియన్ చైర్మన్ జగిని ప్రసాద్ చేతులమీదుగా బంగారు పతకాలు అందించి, శాలువాలతో సత్కరించటం జరిగింది.

ఈ కార్యక్రమం లో ఇమ్మడి సతీష్ మాట్లాడుతూ క్లబ్ సేవలు గుర్తించి పతకాలు ఇచ్చి ప్రోత్సాహం అందించటం, తద్వారా మున్ముందు ఇంకా మంచి కార్యక్రమాలు చేయటానికి ఉత్సాహం కలుగుతుందని తెలిపారు. ఈ సందర్భముగా కార్యక్రమాలు విజయవంతం కావటానికి వెన్నంటి ప్రోత్సహిస్తున్న దాతలకు, వాసవి క్లబ్ ఆఫీసర్ లకు, ఉపాధ్యక్షులకు, సలహాదారులకు, సబ్యులకు పేరు పేరున వాసవి క్లబ్ కోదాడ తరుపున కృతజ్ఞతలు తెలియచేసారు.

రైతుల పక్షాన ముఖ్యమంత్రి కేసీఆర్ కు రుణపడి ఉంటాం

కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఆవుల రామారావు

కోదాడ ,ఆగస్టు 2(వాయిస్ టుడే ప్రతినిధి): రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఆవుల రామారావు అన్నారు. బుధవారంముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో రైతులందరికీ రైతు రుణమాఫీ చేయాలంటూ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం పట్ల వారు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రైతులందరి పక్షాన ముఖ్యమంత్రి కేసీఆర్ కు రుణపడి ఉంటామన్నారు. రైతుల సంక్షేమంపై చిత్తశుద్ధి కలిగిన పార్టీ ఒక్క బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. గతంలో అనేక పార్టీలు రైతులను ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెట్టి ఓట్లు దండుకొని వారి సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని అన్నారు. కరోణ మహమ్మారితో ఆదాయం లేనప్పటికీ, కేంద్ర ప్రభుత్వం సహకరించినప్పటికీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ లక్ష లోపు రుణాలు మాఫీ చేయడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ కు రైతులందరి పక్షాన రుణపడి ఉంటామన్నారు

28వ రోజుకు చేరుకున్న పారిశుద్ధ్య కార్మికుల సమ్మె

నిర్మల్ జిల్లా.ముధోల్ నియోజక వర్గం.ఆగస్ట్.2(వాయిస్ టుడే): తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ కేంద్రమైన ముధోల్లో గత 28 రోజులుగా పారిశుద్ధ్య కార్మికులు సమ్మె చేస్తున్నారు. బుధవారం పారిశుద్ధ కార్మికులు మాట్లాడుతూ అధికారులు నాయకులు తమకు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మా సమస్యలు పరిష్కారం చేయకుండా తాత్కాలిక కార్మికులను నియమించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెగ్యులర్ కార్మికులకు నెలసరి జీతాలు ఇవ్వకుండా నెలలు గడుస్తున్న జీతాలు రాక జీవనం ఎలా కొనసాగించాలని వాపోయారు. మాకు జీతాలు ఇవ్వడానికి డబ్బులు లేవా అని కార్మికులు ప్రశ్నించారు. ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించాలని కోరారు.

కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలి

కోదాడ, ఆగస్టు2(వాయిస్ టుడే ప్రతినిధి) కోదాడ గవర్నమెంట్ హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులతో మాట్లాడుతున్న మెడికల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ఈ యొక్క కార్యక్రమంలో సిఐటియు కోదాడ పట్టణ కార్యదర్శి మిట్ట గనుపుల ముత్యాలు. కార్మికులు షేక్ రఫీ నాగరాజు , జానమ్మ ,తిరుపమ్మ ,బాలు ,వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ప్రాణాలు కాపాడిన సోం పోలీస్ స్టేషన్ సిబ్బంది

ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో: నిర్మల్ జిల్లా కేంద్రంలోని సోన్ మండలం గోదావరి నదిలో బ్యాగరి బీరయ్య , నివాసం అండకూర్ అనే వ్యక్తి కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురై సోన్ గోదావరి నది నందు దూకి ఆత్మహత్య కు పాల్పడుతుండగా ...సోన్ పోలీస్ స్టేషన్ కు సమాచారం రాగానే...సోన్ %హ×% రవీందర్ మరియు హెడ్ కానిస్టేబుల. ప్రతాప్ రెడ్డి , సోన్ సిబ్బంది అయిన భీమన్న (భీమేష్) రైటర్ మరియు పెట్రో కార్ సిబ్బంది శేఖర్ సంఘటన స్థలం వద్దకు వెళ్లి అతనిని అపి సురక్షితంగా పోలీస్ స్టేషన్ కు తీసుకు వచ్చి...తన కుటుంబ సబ్యులకు సమాచారం ఇచ్చి వారి యొక్క కుటుంబ అప్పగించడం జరిగింది....